# మాయాబజార్
సినిమాలు-రాజకీయాలు-మీడియా!

బుధవారం
16 జనవరి 2024
పేజీలు : 2


mayabazarweekly@gmail.com


www.lokpen.com


సినిమా



### చిరు, అల్లు కుటుంబం
## సంక్రాంతి కలయిక!

పాడి పంటల, భోగ భాగ్యాల ఈ సంక్రాంతి ప్రతి ఇంటా ఆనందాల పంటలు పండించాలని ఆశిస్తూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు ! అంటూ చిరంజీవి ట్వీట్ చేశారు. అలాగే వచ్చే 2025 సంక్రాంతికి కలుద్దాం అంటూ, తాను నటిస్తున్న 156 వ సినిమా విశ్వంభర కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. వచ్చే సంక్రాంతికి ఇక బాక్సులు బద్దలే అన్నమాట! - లోక్ పెన్




జస్ట్ ఫోటో క్యాప్షన్

రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా..అదే ప్రభంజనం! అతడే బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి!

రాజకీయం

### చంద్రగిరిలో కానుకల పంపిణీకి
# ఎక్కడిదీ డబ్బంతా..!

- దోచుకున్న డబ్బులతో ప్రజలను మభ్యపెట్టే విధంగా కానుకల పంపిణీ!
- రేపు అనేది లేదనుకుని బరి తెగించారు!
- ఓట్ల నమోదులో అక్రమాలపై చంద్రగిరిని కేస్ స్టడీగా తీసుకోవాలని ఎన్నికల కమీషన్ ను కోరాం!
- 'పులివర్తి నాని'' చేసే పోరాటం ధర్మపోరాటం!
- 6 నెలలు పోరాడి మనస్తాపం చెందాడు!
- మీడియాతో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు



దొంగ ఓట్లు ఏరివేతకు తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట దీక్ష చేసిన చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ని సోమవారం నాడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రగిరి నియోజకవర్గంలో వైసీపీ నాయకులు ఎక్కడాలేనివిధంగా కానుకలు పంపిణీ చేస్తున్నారని, దీనికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తోంది? అని ఆయన ప్రశ్నించారు. ఎంత దోపిడీ చేస్తున్నారో ఈ కానుకల పంపిణీ చూస్తే అర్థం చేసుకోవచ్చని, దీన్ని ప్రజలు వచ్చే ఎన్నికల్లో అయినా తిప్పికొట్టేవిధంగా తీర్పు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

(లోక్‌పెన్- తిరుపతి)

"రాష్ట్రంలో దొంగ ఓట్లు నమోదులో అడ్డు అదుపు లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. వైసీపీ ఓటమి భయంతో ఓట్లు నమోదులో అవకతవకలు పాల్పడుతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా దొంగ ఓట్లు నమోదు మొదలైందని టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. ఓటరు లిస్టు ఎన్నికల అధికారులు తయారు చేస్తారు .. పార్టీలు ప్రచారం చేసి ఓట్లు అడుగుతారు.. కానీ ఎక్కడా చూసినా దుర్మార్గంగా వైసీపీ నేతలు దొంగ ఓట్లు చేరుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లు తీసేయడం చేస్తున్నారని ఆయన విమర్శించారు. (మిగతా2లో)



## కాంగ్రెస్ బలోపేతానికి వైఎస్ రక్తం
# పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల

**ఢిల్లీ:** ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఇప్పటి వరకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన గిడుగు రుద్రరాజు నిన్న పదవికి రాజీనామా చేశారు.. అయన స్థానంలో షర్మిలకు పగ్గాలు అప్పగించారు.గిడుగు రుద్రరాజును సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించింది.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటనను విడుదల చేసింది.. దీనిపై షర్మిల స్పందించారు. "ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అప్పగించడం ద్వారా నాపై నమ్మకం ఉంచిన ఖర్గేకి, సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, కేసీ వేణుగోపాల్‌కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం అందించేలా పూర్తి నిబద్ధతతో, చిత్తశుద్ధితో, విధేయతతో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. మాణికం ఠాగూర్‌కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ప్రతి ఒక్క కాంగ్రెస్ సైనికుడితో కలిసి చేయి చేయి కలిపి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అంతేకాదు, మాజీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, రాష్ట్రంలోని ఇతర కాంగ్రెస్ నేతలందరి మద్దతును కోరుకుంటున్నాను. వారి సహకారంతో నిర్దేశిత లక్ష్యాలను అందుకునేలా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

సమాచారం



## ఎక్కడ వస్తున్నదో.. ఇలా తెలుసుకోండి
### తిరుపతిలో డబుల్ డెక్కర్ బస్సు!

(లోక్‌పెన్-తిరుపతి)

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నగరంలో ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సర్వీసు, అదికూడా డబుల్ డెక్కర్ బస్సు. ఈమధ్య ఆ బస్సు నాకు రెండు, మూడు పర్యాయాలు ఎదురుపడింది. చూడటానికి చాలా ఆందంగా ఉంది. లగ్జరీ లుక్ అదిరింది. కానీ, నేను చూసిన రెండు మూడు పర్యాయాలు ఆ బస్సులో 10 మంది కూడా కనిపించలేదు. సరే కారణాలు తెలియదు. తెలుసుకుందాంలే అనుకున్నాను. కానీ తెలుసుకోలేదు. ఇంతలో ప్రెస్‌క్లబ్ వాట్సప్‌లో వచ్చిన మెసేజ్ నా సందేహాలకు కొంత సమాదానం ఇచ్చింది. ఈ మెసేజ్ ఇలా ఉంది. " ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు డబుల్ డెక్కర్ బస్సులో లైవ్ ట్రాకింగ్ సిస్టమ్ - ఈ లైవ్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా బస్సు ఏ ప్రాంతంలో ఉంది , ఎంత దూరంలో ఉంది, ఎంత సమయంలో రానుంది,లాంటి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు. డబుల్ డెక్కర్ బస్సులో ఉచిత ప్రయాణాన్ని ఆస్వాదించండి. ఈ క్రింది లింక్ ఉపయోగించి బస్సును ట్రాక్ చేయండి http://tinyurl.com/52kch7jt " ఇదీ ఆ మెసేజ్ సారాంశం.

డబుల్ డెక్కర్ బస్సు ప్రవేశపెట్టారు. ఇది ప్రజలకు చాలా ప్రయోజనకరం. కానీ బస్సు టైమింగ్స్ , స్టాపింగ్స్ చాలా అంశాలు చాలా ముఖ్యం. అందుకే తిరుపతి నగర ప్రజలు బస్సు ఎప్పుడు, ఎక్కడ వచ్చేదీ ఇలా ఆన్‌లైన్ ట్రాకింగ్‌లో తెలుసుకోవచ్చు. ఇక చాలా మంది ఈ పద్ధతి ద్వారా తెలుసుకుంటారు. కానీ తెలుసుకోలేని వారి కోసం ..బస్సు ఏ సమయానికి ఏ కూడలికి వస్తుందో..అనే పట్టిక ఒకటి బస్సులో, బస్‌స్టాపుల దగ్గర కూడా అందిరికీ కనిపించేలా ఏర్పాటు చేస్తే ఇంకా ప్రయోజకనకరగా ఉంటుంది. ఆన్‌లైన్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసినందుకు తిరుపతి నగర పాలక అధికారులను అభినందించాల్సిందే.

# మాయాబజార్

సినిమాలు-రాజకీయాలు-మీడియా!



# ఎక్కడిదీ డబ్బంతా..!

( మొదటి పేజీ తరువాయి)

"చంద్రగిరి నియోజకవర్గాన్ని ఎన్నికల కమీషన్‌కు కేసు స్టడీగా తయారు చేశారు. తిరుపతి కలెక్టర్, ఎస్పీ పై ఎన్నికల కమీషన్ సీరియస్ అయింది. గతంలో పార్లమెంటు ఎన్నికల్లో అవకతవకలు జరిగాయి..ఏం చర్యలు తీసుకున్నారు? ఇష్టం లేకపోతే రాజీనామా లేకపోతే సెలవు పెట్టి వెళ్లిపోవాలని ఎన్నికల కమీషన్ చెప్పింది. దొంగ ఓట్లు తొలగించాలని పులివర్తి నాని 6 నెలలుగా పోరాడుతున్నాడు. రాక్షసులు చేసే పనులు చూసి మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నం చేశాడు. నాని చేసే పోరాటం ధర్మపోరాటం.... ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి చేసే పోరాటం" అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

"వీళ్లకు డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయో అర్థం కావడం లేదు. 45ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఇలాంటి నేరస్తులను, దొంగలను చూడలేదు. ఎప్పుడూ చూడని విధంగా మనీ పవర్, భూకబ్జాలు, దోచుకోవడాలు.. ఆ డబ్బులు తీసుకొచ్చి ప్రజల్ని మభ్యపెట్టే విధంగా కానుకలు పంపిణీ చేయడం చేస్తున్నారు. ఇవి అవినీతికి, అక్రమాలకు, దౌర్జన్యాలకు పరాకాష్టగా మారిందని చంద్రబాబు నాయుడు నిప్పులు చెరిగారు.


చంద్రగిరి నియోజకవర్గంలో 6మండలాలు ఉన్నాయి. పక్కనే తిరుపతి, శ్రీకాళహస్తి, జీడి నెల్లూరు, పుంగనూరు, పూతలపట్టు, పీలేరు నియోజకవర్గాలు ఉన్నాయి. వైసీపీ వాళ్ళు చేసే మోడ్ ఆఫ్ ఆపరేషన్ ఫామ్ 6 ఫామ్ 7 ఫామ్ 8 విచ్చలవిడిగా ఉపయోగించారు. గతంలో చంద్రగిరిలో 2,90,000 ఓట్లుతో 325 బూతులు ఉన్నాయి. ఇప్పుడు 308000 ఓట్లు అన్నారు. దీనికి 395 బూతులు పెంచేశారు. 18వేల ఓట్లుకు 70 బూతులు పెంచేశారు. ఎమ్మెల్యే స్వగ్రామం తుమ్మలగుంటలో 4 బూతులను 7 బూతులు చేశారు. 37వేల ఓట్లు మార్పులు, చేర్పులు వచ్చాయి. ఫామ్ 6 ద్వారా 25వేల కొత్త ఓట్లు చేర్చారు. అందులో 40, 80 ఏళ్ల వయసు గల 6 వేల మంది కొత్త ఓటర్లు వచ్చారు. వారు ఎక్కడ నుంచి వచ్చారో తెలియదు. ఫోటో సిమిలర్ ఎంట్రీస్ 14వేల ఓట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

అలాగే తిరుపతి, శ్రీకాళహస్తి, పూతలపట్టు, పీలేరు ఇలా పక్క నియోజకవర్గాల ఓట్లు చంద్రగిరిలో చేర్చారు. అధికారులు ఏ స్థాయిలో కుమ్మక్కయ్యారో తెలుస్తుంది. అధికారులు పాస్వర్డ్ ఇవ్వడంతో వాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పోలింగ్ బూతులు, నియోజకవర్గాలు మార్చారు. ఇక్కడే అన్ని తయారు చేసేశారు. డెకాయిట్స్, కరుడుగట్టిన నేరస్తులు, ఉగ్రవాదులు కంటే దరిద్రంగా చేస్తున్నారు. రేపు అనేది లేదనుకుని బరి తెగించారు. ఎన్నికల అవకతవకల పై అధికారులకు స్పష్టంగా తెలియజేశాం... చంద్రగిరిని కేస్ స్టడీగా తీసుకోమన్నాం. ఎన్నికలు విధులు బాధ్యతాయుతమైనవి.. తప్పులు చేస్తే జైలుకు పోతారు. ఉపాధ్యాయులను, సీనియర్ ఉద్యోగులను ఎన్నికల విధుల్లోకి తీసుకోకుండా వైసీపీకీ కావాల్సిన సచివాలయం సిబ్బందిని తీసుకుని అవకతవకలకు తలుపు తెరిచారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఏకంగా దొంగ ఆధార్ కార్డులు కూడా ప్రింట్ వేసేశారు. ఇవన్నీ ఇకపై జరగవు.. ప్రజలు నిర్ణయించుకున్నారు... ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపించడం ఖాయమని నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.




## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ప్రధాని మోడి!

ప్రధానమంత్రి నరేంద్రమోడీ మంగళవారం సత్యసాయి జిల్లాలోని లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు. ఆలయాల చరిత్ర గైడ్, సినియర్ జర్నలిస్ట్ మైనాస్వామి ఈ సందర్భంగా లేపాక్షిలోని వీరభద్రస్వామి ఆలయ చరిత్ర గురించి ప్రధానికి వివరించారు.



## తిలకించి..పులకించిన అభిమాన జనం

# ఒక మిలియన్ పైమాటే!

రాజకీయపార్టీలు కార్యకర్తల్లో జోష్ నింపడానికి, ప్రజల్ని ప్రభావితం చేయడానికి పార్టీ పరంగా, పార్టీలకు నాయకత్వం వహించేవారి గురించి ఉత్తేజితమైన పాటల్ని రికార్డుచేసి విడుదల చేయడం కొత్తేమీకాదు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాజాగా 'జనం గుండెల్లో గుడి కట్టడమే జగనన్న అజెండా' అనే పాటని ఇటీవల విడుదలచేశారు. ఇప్పుడు ఆపాట సామాజిక మాధ్యమాలను షేక్ చేస్తోంది. ఇప్పటివరకూ 10 లక్షల మందికిపైగా ఆపాటను అభిమానం జనం తిలకించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది.

ఆధ్యాత్మికం!

# కన్నుల పండువగా గోదా కల్యాణం

(తిరుపతి, 15 జనవరి 2024)

టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలో గల మైదానంలో సోమవారం రాత్రి కన్నుల పండువగా గోదా కల్యాణం జరిగింది. ముందుగా కృష్ణస్వామి, ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి అర్చకస్వాములు కల్యాణ వేదిక మీద వేంచేపు చేశారు. ఎస్వీ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన గోదా కల్యాణం నృత్యరూపకం ఆద్యంతం అలరించింది.



అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు రఘునాథ బృందం అన్నమాచార్య సంకీర్తనలను సుమధురంగా ఆలపించింది. అనంతరం తిరుమల ఆలయ అర్చకులు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణం, రక్షాబంధనం అగ్నిప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. సర్కారు సంకల్పం, భక్తుల సంకల్పం, మధుపర్క నివేదనం, వస్త్ర సమర్పణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు. ఆతరువాత మహా సంకల్పం, స్వామి,అమ్మవార్ల ప్రవరలు, మాంగల్యపూజ, మాంగల్య ధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం ప్రధాన హోమము, లాజ హోమము, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిపారు. వారణమాయిరం, మాలా పరివర్తనం, అక్షతారోపణం జరిపి చివరగా నివేదన, మంగళ హారతులు నిర్వహించారు. గోవింద నామ సంకీర్తనలతో గోదా కల్యాణం కార్యక్రమం ముగిసింది.

అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మ కార్యక్రమం వ్యాఖ్యాతగా వ్యవహరించి గోదా కల్యాణం విశిష్టతను వివరించారు.



జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం విసి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ్ కుమార్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల్ దీక్షితులు, ఎస్వీ సంగీతనృత్య కళాశాల ప్రిన్సిపాల్ ఉమా ముద్దు బాల తదితరులు పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసింది.

మీడియా!

## జర్నలిజం, రాజకీయాలు..

# వేర్వేరు కాదు!

జర్నలిజం, రాజకీయాలు వేర్వేరు అని, వేరుకాదు అని ఇటీఇవల ఒక సోషియల్ మీడియా సమూహంలో చర్చ చోటు చేసుకుంది. ఆ సందర్భంగా నేను నా అభిప్రాయాన్ని ఇలా వ్యక్తం చేశాను.

జర్నలిజం, రాజకీయాలు..వేర్వేరు కాదు. రెండూ ఒక్కటై చాలా కాలం అయ్యింది. ముసుగులు చాలా సహజంగా, అనివార్యంగా, తొలగిపోయి చాలా కాలమే అయ్యింది.

రాజకీయ పార్టీలు క్రియాశీల మైన ప్రత్యక్ష రాజకీయ వ్యవస్థ. జర్నలిజం క్రియాశీలమైన పరోక్ష రాజకీయ వ్యవస్థ. జర్నలిజం ఒకప్పుడు ఇండిపెండెంట్ గా వ్యవరించేది.

జర్నలిజం ఒకప్పుడు స్వాతంత్ర్యం కోసం, దేశం కోసం, సమాజం కోసం. నాడు ఆస్తులు అమ్మి పత్రికలు నిర్వహించారు. అది ఒక దశ. ఆపై పరిమిత వ్యాపార దృక్పథం వచ్చి చేరినా, విలువలకు కట్టుబడి సమాజ హితం వైపు నిలిచేవారు. అది రెండో దశ.

ఆ తర్వాత..కాలానుగుణంగా పత్రికలు, టీవీలు ఆస్తులు సంపాదించు కోవడానికి, రాజకీయంగా ప్రజల్ని ప్రభావితం చేసి అంతిమంగా అధికారం చెక్కించు కోవడానికి అనే మూడో దశ నడుస్తోంది.

ఇపుడు జర్నలిజం, స్వతంత్రత అబద్ధం. నిష్పక్ష పాతం అని ఎవరైనా అంటే అది నిజం కాదు. ఈ ముసుగులు తొలగి పోయి, తోగిపోయెలా పరిణామాలు సంభవించి కూడా దశాబ్దం, అంతకంటే ఎక్కువే అయ్యింది. జర్నలిజం , రాజకీయాలు ఒకప్పుడు వేర్వేరు. ఆపై రాజకీయ అనుబంధం, ఆ తర్వాత బంధం, సమ్మిళితం అయిన బంధం. వెరుకాని, వేర్వేరు కాని బంధం.

జర్నలిజం, రాజకీయాలు ఒక్కటే. రాజకీయాల్ని నిలబెట్టే జర్నలిజం, రాజకీయాల్ని తలదన్నే జర్నలిజం, కార్పొరేట్ జర్నలిజం, సంపదని పోగుచేకునే జర్నలిజం నడుస్తువున్న దశలో..జర్నలిజం ఏ పక్షమైనా, అంతిమంగా అందులో సామాజిక హితం ఏమిటి? ఎంత మేరకు వుంది? అని చూడటానికి భూతద్దం వేసి చూడాల్సిన స్థితిలో వుంది.

ఆ పక్ష మైన, ఈ పక్షమైనా, శ్రమ దోపిడీలో తనకు తానే సాటి అని, నిరూపించుకుని, తనకు తిరుగులేదు అని రొమ్ము విరుచుకుని నడుస్తున్న జర్నలిజం. జర్నలిజం అంటే జర్నలిస్టులు కాదు. జర్నలిజం అంటే యాజమాన్యాలు. కార్పొరేట్ యాజమాన్యాలు. రాజకీయ పంట పండించడంలో, ఆ సేద్యంలో జర్నలిస్టులు కూలీలు. శ్రమ దోపిడీకి గురవుతున్న కూలీలు.


ప్రధాన స్రవంతి మీడియా ఆస్తులు కూడగట్టుకునే వ్యాపారం. రాజకీయాల్ని , తద్వారా అధికారాన్ని ఒడిసి పట్టుకునే వ్యవహారం. ఇక చిన్న పత్రికలు బతుకు తెరువు కోసం. అలవాటు పడిపోయిన జీవితము నుండి బయట పడలేక, బతుకు తెరువు కొనసాగించే జీవితం. కావున.. జర్నలిజం, రాజకీయాలు వేర్వేరు కాదు. అవి రెండూ పొత్తు పెట్టుకుని , విలీనం అయిపోయి చాలా కాలం అయ్యింది.


*– లోక్ పెన్*

***98491 28484***

**lokeshpennabadi@gmail.com**

**www.lokpen.com**


కార్పొరేట్ మీడియా అండ్ త్రెట్ టు డెమోక్రసీ అనే పుస్తకాన్ని రాబర్ట్ డబ్ల్యు మాక్ చెస్నీ రాశారు. ఇది అమోజాన్‌లో లభిస్తుంది. వెల రూ.521/-